# మహా ఆత్మ

- అయినాపురపు రఘు.



ఓ జననం జరిగింది - మారణహోమం ఆగింది
పరపీడన తొలగింది - ప్రమోదం నిలిచింది
కరవాలాన్ని కాదు, కారుణ్యాన్ని ఊతగా చేసుకుని
అహింసకు ఆయన ఆలవాలమయ్యాడు.
నా బదులు మనం చేర్చి, నిరంతర కృషితో
నిస్వార్థానికే నిర్వచనంగా నిలిచాడు.
సరిపడు వస్త్రధారణే సరిసరియని
నిరాడంబరతకు నిజరూపమయ్యాడు.
చేయి చేయి కలిపి, ఒకే బాటలో నడిపి
సత్యాగ్రహమే శాంతికి సాధనమని చాటాడు.
గుండు గుండెను చీల్చినా వచ్చింది పరమాత్మ నామం
నిజమైన భక్తిభావనకు ఆయనే భాష్యం
మంచితనంతో మహనీయుడయ్యాడు.
తుపాకీల స్వరాజ్యం వలదని, శాంతి మార్గమే మనదని
కులమత భేదం వద్దని, సంఘీభావన సరియనే...
ఆయన .... (?)
ఆశలు ఆశయాలు మనకి అనుసరణీయం
అదే సర్వజనావళి భవితకు శరణ్యం
ఆయన చూపిన అహింసా మార్గంలో సాగుతూ
అందరం, జగానికంతా ఆదర్శం అవుదాం.
(అక్టోబరు 2, గాంధీ జయంతి సందర్భముగా)